





షెడ్యూల్.. వచ్చేసింది

- ఏప్రిల్ 18న ఎన్నికల నోటిఫికేషన్
- మే 13న పోలింగ్.. జూన్ 4న ఓట్ల లెక్కింపు
- ఈ సారి పోలింగ్ జరిగిన 22 రోజుల్లోనే ఫలితాలు

గుంటూరు, మార్చి 16 (ఆంధ్ర జ్యోతి): గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లావాసులు ఎదురు చూస్తున్న సార్వ త్రిక ఎన్నికల షెడ్యూల్ శనివారం విడుదలైంది. దేశ వ్యాప్తంగా ఏడు దశల్లో ఎన్నికలు జరగనుండగా ఆంధ్రప్రదేశ్‌లో నాల్గో దశలో ఎన్నికలు నిర్వహించ నున్నట్లు ఈసీ ప్రకటించింది. దీంతో ఎన్నికల ప్రచారానికి రాజకీయ పార్టీల కు తగినంత సమయం అందుబా టులోకి వచ్చినట్లైంది. షెడ్యూల్ శనివా రమే విడుదలైనప్పటికీ గుంటూరు, ప ల్నాడు, బాపట్ల జిల్లాల్లో ఎన్నికల నోటిఫికేషన్ ఏప్రిల్ 18న విడుదల కానుంది. అదే రోజు నుంచి నామి నేషన్లను


నేతల ఫ్లెక్సీలను తొలగిస్తున్న జీఎంసీ సిబ్బంది

స్వీకరిస్తారు. ఏప్రిల్ 25 వరకు నామినేషన్ల దాఖలుకు గడువు ఇచ్చారు. 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుంది. అదే రోజు ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, వారికి కేటాయించిన గుర్తులను ప్రకటిస్తారు. మే 13న సోమవారం పోలింగ్ జరుగుతుం ది. ఓట్ల లెక్కింపు జూన్ 4న నిర్వహి స్తారు. గత 2019 సార్వత్రిక ఎన్నికలతో పోల్చి చూస్తే అప్పట్లో మొదటి విడత లోనే ఇక్కడ ఎన్నికలు జరిగాయి. దాంతో పోలింగ్ జరిగిన తర్వాత ఓట్ల లెక్కింపు జరగడానికి 40 రోజులకు పైగా సమయం పట్టింది. ఈ దఫా రాష్ట్రంలో పోలింగ్ మొదటి విడతలో వద్దని కొన్ని పార్టీలు హైకోర్టుని ఆశ్రయించాయి. వారి విజ్ఞప్తిని పరిశీలించాలని హైకోర్టు కేంద్ర ఎన్నికల సంఘానికి సూచిం చింది. కాగా ఈ దఫా నాల్గో విడతలో ఎన్నికలు జరగనుండటం, అలానే ఓట్ల లెక్కింపుని గతంతో పోల్చితే 11 రోజులు వెనక్కు జరిపింది. పండగలు, ఎండల తీవ్రత, పిల్లల పరీక్షలు వంటి వాటిని పరిగణనలోకి తీసుకుని ఈసీ ఈ నిర్ణయాన్ని తీసుకున్నట్లు ప్రకటించింది. ఈసారి పోలింగ్ జరిగిన 22 రోజుల్లోనే ఫలితాలు వెలువడతాయి. గతంలో వలే తొలి విడతలోనే సార్వత్రిక ఎన్నిక లు జరగాలని వైసీపీ వర్గాలు ఎన్నో ఆశలు పెట్టుకుని ఎదురు చూశాయి. దాని వల్ల ఎన్నికల ఖర్చు తగ్గడంతో పాటు సెంటిమెంట్ వర్కు అవుతుంద ని భావించాయి. ప్రతి పక్షాలు మాత్రం చివరి విడతల్లో ఎన్ని కలు జరిగితే తమకు మేలని భావిం చాయి.

అయితే ఎన్నికల సంఘం మధ్యే మార్గంగా నాల్గో విడత లో నిర్వహించడానికి నిర్ణయం తీసుకున్నది.

రెండున్నర నెలలకు పైగా కోడ్ అమలు

ఎన్నికల కోడ్ ఈ దఫా రెండున్నర నెలలకు పైగా అమలులో ఉండనుంది. ఈసీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటనతో శనివారం మధ్యాహ్నం నుంచే కోడ్ అమలులోకి వచ్చేసింది. ఇది మొదలు జూన్ 4 ఓట్ల లెక్కింపు ముగిసే వరకు అమలులో ఉంటుంది. దీనిని పరిగణ నలోకి తీసుకుంటే దాదాపు 75 రోజుల పాటు కొత్తగా ఎలాంటి అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాప నలు చేయడానికి వీల్లేదు. కోడ్ అమలులోకి వచ్చిన దృష్ట్యా ప్రభుత్వ ఆస్తుల పై, ఆవరణల్లో ఏ పార్టీకి సంబంధించిన పోస్టర్లు, జెండాలు, రంగులున్నా వాటిని తొలగించాల్సిందే. ప్రభుత్వ కార్యాలయాలు, సమావేశ మందిరాల్లో ఉన్న ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి ఫొటోలు తొలగించాలి. రాజకీయ పార్టీల నేతల విగ్రహాలకు ముసుగులు తొడగాలి.

ఆర్థిక సాయం విడుదలపై అభ్యంతరం

చేయూత, ఈబీసీ పథకాలకు సం బంధించి లబ్ధిదారులకు విడుదల చే యాల్సిన ఆర్థికసాయాన్ని ప్రభుత్వం జాప్యం చేస్తూ వస్తోన్నది. వాస్తవానికి వీటికి గత ఏడాదే ఆర్థికసాయం విడు దల చేయాలి.


నేతల విగ్రహాలకు ముసుగులు తొడుగుతున్న జీఎంసీ సిబ్బంది

అలాంటిది ఎన్నికల కోసం వాయిదా వేస్తూ ఈ నెలలో లాం ఛనంగా విడుదల చేశారు. చేయూత కింద ఒక్కో లబ్ధిదారుడికి రూ.18,750, ఈబీసీ నేస్తం కింద రూ.15 వేలు విడు దల చేయాలి. అయితే సీఎం లాంఛ నంగా ప్రారంభించి రెండు వారాలు గడుస్తున్నా ఇప్పటివరకు చేయూతకు సంబంధించి కొందరి ఖాతాలకే నగదు జమైంది. ఇప్పుడు ఎన్నికల కోడ్ అమ లులోకి వచ్చిన నేపథ్యంలో వాటిని నిలిపేయాలని ప్రతిపక్షాలు కోరుతున్నాయి.

ఛలో బొప్పూడి

- సభకు సర్వం సిద్ధం
- నేడే ప్రజాగళం బహిరంగ సభ
- తరలివస్తున్న అతిరథమహారథులు
- ఉరిమే ఉత్సాహంతో కూటమి శ్రేణులు
- చారిత్రాత్మక సభకు అసాధారణ ఏర్పాట్లు

చిలకలూరిపేట, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): టీడీపీ-జనసేన-బీజేపీ పొత్తు అనంతరం.. ఎన్నికల షెడ్యూల్ విడుదల తర్వాత.. ప్రధాని నరేంద్రమోదీ, టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్‌లు ఒకే వేదికపై తొలిసారి ఎన్నికల శంఖారావం పూరించనున్నారు. ఇందుకు చిలకలూరిపేట మండలం బొప్పూడి వేదికగా మారింది. ఆదివారం బొప్పూడి వద్ద ఉమ్మడిగా జరిగే భారీ బహిరంగ సభకు సర్వం సిద్ధం చేశారు. రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా కూటమి నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ భారీ బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. జాతీయ రహదారి అనుకుని ఉన్న 300 ఎకరాల సువిశాల మైదానంలో అసాధారణరీతిలో ఏర్పాట్లు చేశారు. ప్రజాగళం పేరుతో నిర్వహించే ఈ భారీ బహిరంగ సభలో జనం వారి గొంతుకను వినిపించేందుకు సిద్ధమయ్యారు. కూటమి అధినేత లు ముగ్గురూ సభకు హాజరు కానుండటంతో టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. అంచనాలకు మించి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు హాజరవుతారని నేతలు భావిస్తున్నారు. సుమారు 10 లక్షల మందికి పైగా ప్రజలు హాజరవుతారని కూటమి నేతలు అంచనా వేస్తున్నారు. సభ ఘన విజయానికి కూటమి నేతలు కసరత్తు పూర్తి చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ సీనియర్ నాయకులు పది మంది చొప్పున వేదికపైకి అనుమతి ఇ స్తున్నట్లు నేతలు తెలిపారు. సభా ప్రాంగణంలో త్రిమూర్తుల (మోదీ, చంద్రబాబు, పవన్) ప్రసంగాలను వీక్షించేందుకు 20 భారీ ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. మోదీ, చంద్రబాబు, పవ న్‌కల్యాణ్ పాల్గొనే ఉమ్మడి సభ కావడంతో ప్రజలు స్వచ్ఛందంగా తరలి వచ్చే అవకాశం ఉందని నేతలు ఆశిస్తున్నారు. పల్నాడు, గుంటూరు, బాపట్ల, ఉమ్మడి కృష్ణ, నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి లక్షల సంఖ్యలో ప్రజలు తరలివచ్చేందుకు అవసర మైన ఏర్పాట్లు చేశారు. ఆర్టీసీ బస్సులతో పాటు విద్యా సంస్థల బస్సులను జనాన్ని తరలించేందుకు ఎక్కడికక్కడ నేతలు సిద్ధం చేసుకున్నారు. ఇక కార్లు, జీపులు, ఆటోలను సమకూర్చారు. జనసమీక రణకు పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాలపై నేతలు ప్రత్యేక దృష్టి సారించారు. ఆయా జిల్లాల నుంచి వేలాది ద్విచక్ర వాహనాలపై కూడా అభిమానులు, కార్యకర్తలు, ప్రజలు సభకు తరలిరానున్నారు. చిలకలూరిపేట, ఒంగోలు మార్గంలో జాతీయ రహదారి వెంట మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ లతో కూడిన ఫ్లెక్సీలను భారీగా ఏర్పాటు చేశారు. సభ పూర్తయ్యేసరికి చీకటి పడే అవకాశం ఉండటంతో సభా ప్రాంగణం, పార్కింగ్ స్థలాల వద్ద పెద్దపెద్ద ఫ్లడ్ లైట్లను ఏర్పాటు చేశారు.

ప్రాంగణాన్ని జల్లెడ పట్టిన బాంబ్ స్క్వాడ్

ప్రధాని నరేంద్రమోదీ సభకు హాజరు కానుండటంతో ఎస్పీజీ బృందం ప్రత్యేక నిఘా ఉంచింది. వేదిక, పరిసరాలను శనివారం సాయంత్రం నుంచి స్వాధీనం చేసుకుంది. ప్రాంగణం మొత్తం బాంబ్ స్క్వాడ్, జాగిలాల తో విస్తృత తనిఖీలు నిర్వహించారు. శనివారం ఉదయం నుంచే హెలిప్యాడ్లను ఎస్పీజీ అధికారులు ఆధీనంలోకి తీసుకున్నారు. అటువైపు ఎవరూ రాకుండా ఆంక్షలు విధించారు. వీవీఐపీలు, వీఐపీ లు సంచరించే హెలిప్యాడ్, సభా ప్రాంగణం, రహ దారి వెంబడి బందోబస్తు విధులు కేటాయించిన సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ అవాంఛనీయ సం ఘటనలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఐజీ పాలరాజు ఆదేశించారు. సభ ముగిసి నేతలు తిరుగు పయనమయ్యే వరకు అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని సూచించారు. ఐజీ, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి మరో ఆరుగురు ఎస్పీలు, 11 మంది ఏఎస్పీలు, 27 మంది డీఎస్పీలు, 82 మంది సీఐలు, 256 మంది ఎస్ఐలు సహా 3900 మంది పోలీసులతో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. సభా ప్రాంగణాన్ని బ్లాక్‌లుగా విభజించారు. మహిళల కోసం ప్రత్యేకంగా గ్యాలరీలను కేటాయించారు. సభ ఏర్పా ట్లను మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఆనం రాంనారాయణరెడ్డి, ఎమ్మెల్యే శ్రీదేవి, పాటు బీదా రవిచంద్ర, తదతర నేతలు పరిశీలించారు.

ప్రధాని మోదీ పర్యటన ఇలా..

బొప్పూడిలో ఆదివారం జరిగే ఎన్‌డీఏ ప్రజాగళం బహిరంగ సభకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ హాజరుకా నున్నారు. మోదీ పర్యటన షెడ్యూల్ ఖరారైనట్లు అధికారులు ప్రకటించారు. ఢిల్లీ విమానాశ్రయం నుంచి మోదీ ఆది వారం సాయంత్రం 4.10 గంటలకు ప్రత్యేక విమా నంలో గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. 4.20కి గన్న వరం నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో బొప్పూ డికి బయలు దేరతారు. 4.50కి బొప్పూడిలో ఏర్పాటు చేసిన హెలి ప్యాడ్‌లో ల్యాండ్ అవుతారు. 5.10కి ప్రజాగళం బహి రంగ సభ వేదిక పైకి చేరుకుంటారు. ఈ సందర్భంగా ప్రధానిని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి సత్కరిస్తారు. సాయంత్రం 5.20 నుంచి 5.25 మధ్య పవన్ కల్యాణ్, 5.25 నుంచి 5.30 వరకు పు రందేశ్వరి, 5.30 నుంచి 5.45 వరకు చంద్రబాబు ప్రసం గిస్తారు. 5.45 గంటలకు మోదీ ప్రసంగం ప్రారంభ మౌతుంది. ఆయన ప్రసంగాన్ని పురం దేశ్వరి తెలుగులో అనువాదం చేస్తారు. 6.50 గంటల కల్లా మోదీ పర్యటన ముగించుకుని బొప్పూడిలో ఏర్పా టు చేసిన హెలిప్యాడ్ నుంచి బయలుదేరి రాత్రి 7.20కి గన్నవరం చేరుకుం టారు. రాత్రి 7.30 గంటలకు గన్న వరం నుంచి హైదరాబాద్ బేగంపేట విమానశ్రయానికి వెళతారు.


ఎస్పీలకు సూచనలిస్తున్న ఐజీ పాల్‌రాజ్


సభా ప్రాంగణంలో వేసిన కుర్చీలు


ఏర్పాట్లను పరిశీలిస్తున్న పుల్లారావు,ఆలపాటి తదితరులు


బందోబస్తు ఏర్పాట్లలో పోలీసులు


ట్రయల్‌రన్‌లో భాగంగా సభా ప్రాంగణంలో దిగుతున్న హెలికాప్టర్లు

రంజాన్ వేళలు
ఇఫ్తార్ (సాయంత్రం) 6.24(ఆదివారం)
సహరీ (ఉదయం) 4.58 (సోమవారం)

సిట్టింగ్‌లకే ఛాన్స్



- వ్యతిరేకతను లక్ష్యపెట్టని అధిష్ఠానం
- నరసరావుపేట ఎంపీ అభ్యర్థిగా అనిల్‌కుమార్
- అభ్యర్థుల ప్రకటనతో వైసీపీ శ్రేణుల్లో సంబరాలు

నరసరావుపేట, మార్చి 16: రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఎవరన్న అంశంపై వైసీపీ శ్రేణుల్లో నెల కొన్న ఉత్కంఠకు అధిష్ఠానం తెరిదింపింది. కొంత కాలం గా ఎమ్మెల్యేలకు టిక్కెట్ రాదన్న ప్రచారాన్ని అధిష్ఠానం తిప్పకొట్టింది. మళ్లీ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టిక్కెట్లను కేటాయించింది. జిల్లాలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో ఒక్క చిలకలూరిపేట మినహా మిగతా నియోజవర్గాల్లో ఎమ్మె ల్యేలకే పోటీ చేసే అవకాశాన్ని కల్పిం చింది. నెల్లూరు జిల్లా ఎమ్మెల్యే అనిల్ కుమార్ యాదవ్‌ను నరసరావుపేట లోక్‌సభ అభ్యర్థిగా ప్రకటించారు. మంత్రి అంబటి రాంబాబు సత్తెనపల్లి, ఎమ్మెల్యేలైన గోపిరెడ్డి శ్రీని వాసరెడ్డి నరసరావుపేట, బొల్లా బ్రహ్మనాయు డు వినుకొండ, పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మాచర్ల, కాసు మహేష్‌రెడ్డి గురజాల, నంబూ రు శంకరరావు పెదకూరపాడు నుంచి వైసీపీ తరఫున మళ్లీ బరిలోకి దిగను న్నారు. చిలకలూరిపేట ఎమ్మెల్యే, మంత్రి రజినీని గుంటూరు పశ్చిమకు బదిలీ చేసి ఆ స్థానంలో సమన్వయకర్తగా నియమించిన మల్లెల రాజేష్‌నాయుడుకు అధిష్ఠానం మొండిచేయి చూపింది. గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడును చిలకలూరిపేట అభ్యర్థిగా ప్రకటిం చారు. ఇక్కడ స్థానికులకు కాకుండా స్థానికేతరుల కు టిక్కెట్ ఇవ్వడంపై కొందరు నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. నరసరావుపేట, సత్తెనపల్లి, పెదకూ రపాడు, వినుకొండ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు తిరిగి టిక్కెట్ ఇవ్వొద్దంటూ గతంలో ఆందోళనలు జరిగాయి. ఎమ్మెల్యేలకు వ్యతిరేకంగా నియో జకవర్గాల్లో కార్యక్రమాలను కూడా నిర్వహిం చారు. అసమ్మతి వర్గాలతో అధిష్ఠానం చర్చ లు జరిపి పార్టీ కోసం పనిచేయాల్సిందేనని తేల్చి చెప్పినా వారు మెత్తపడలేదు. అయినా అధిష్ఠానం తిరిగి సిట్టింగ్‌లకే పోటీ చేసే అవ కాశం కల్పించి వ్యతిరేక వర్గాల వాదనను తోసిపు చ్చింది. పిన్నెల్లి ఐదో సారి, డాక్టర్ గోపిరెడ్డి మూ డోసారి, శంకరరావు, మహేష్‌రెడ్డి, బ్రహ్మ నాయుడులు రెండో సారి పోటీలో నిలుస్తున్నారు. అధిష్ఠా నం అభ్యర్థుల ప్రకటనతో ఆయా నేతల అభిమానులు బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకుని, మిఠాయి లు పంపిణీ చేసుకున్నారు.

రేపటి నుంచి పది పరీక్షలు

- హాల్‌టికెట్‌తో విద్యార్థులకు ఉచిత ప్రయాణం

నరసరావుపేట టౌన్, మార్చి 16: పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు విద్యాశాఖాధికారులు అన్నిచర్యలు చేపట్టారు. సోమవారం ప్రారంభమయ్యే పరీక్షలు ఈ నెల 30 వరకు జరుగుతాయి. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. నరసరావుపేటలోని డీఈవో కార్యాలయంలో శనివారం జరిగిన మీడియా సమావేశంలో డీఈవో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థులు హాల్ టికెట్ చూపించి ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేయవచ్చన్నారు. పరీక్షల కోసం జిల్లా వ్యాప్తంగా 127 కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. 29244 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవతారన్నారు. ఉదయం 9 గంటల నుంచి కేంద్రంలోకి విద్యార్థులను అనుమతిస్తామన్నారు. 2090 ఇన్విజిలేటర్లు, 12 ఫ్లైయింగ్ స్క్వాడ్లు, 80 సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశామన్నారు.

ప్రజాగళంను విజయవంతం చేయండి : ఆనందబాబు



వేమూరులో టీడీపీ జనసేన సంయుక్త సమావేశంలో మాట్లాడుతున్న మాజీమంత్రి ఆనందబాబు

వేమూరు, మార్చి 16: తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీలు సంయుక్తంగా చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి గ్రామం వద్ద ఆదివారం నిర్వహించనున్న ప్రజాగళం మహాసభను విజయవంతం చేయాలని మాజీమంత్రి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు, జనసేన, టీడీపీ ఉమ్మడి అభ్యర్థి నక్కా ఆనందబాబు పిలుపునిచ్చారు. వేమూరులో శనివారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి జనసేన, టీడీపీ విస్తృత స్థాయి సంయుక్త సమావేశానికి బాపట్ల పార్లమెంటరీ టీడీపీ అధికార ప్రతినిధి జొన్నలగడ్డ విజయబాబు అధ్యక్షత వహించారు. ఆనందబాబు మాట్లాడుతూ ఎన్నికల కోడ్ రావడంతో రాష్ట్రానికి పట్టిన జగన్ పీడ విరగడ కానుందన్నారు. ఎన్నికల నిబంధనలకు అధికారులు కానీ, అధికార పార్టీ వారు కానీ వ్యతిరేకంగా వ్యవహరిస్తే పార్టీ శ్రేణులు అప్రమత్తంగా ఉండి ఫొటోలు, వీడియోలు తీసి పార్టీ సెల్‌కు అందజేయాలన్నారు. తద్వారా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న వైసీపీ నాయకుడు వరికూటి అశోక్‌బాబు ఓట్ల కోసం కోట్లు ఎరవేసే ప్రక్రియను ప్రారంభించాడని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ వలంటీర్లకు వ్యతిరేకం కాదని, ప్రస్తుతం ఉన్న విధానాలను అమలు పర్చడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వం ద్వారా సంపదను సృష్టించి అభివృద్ధిని సాధిస్తామన్నారు. సొంత చెల్లి, బాబాయి కూతురే జగన్‌కు ఓటు వేయవద్దని ప్రకటించడం ద్వారా జగన్ రాక్షసత్వం తెలుస్తోందన్నారు. రాష్ట్రంలో వన్‌సైడ్ వేవ్ ఉందని దాన్ని పార్టీల శ్రేణులు ముందుకు తీసుకువెళ్ళే బాధ్యత తీసుకోవాలన్నారు ప్రతి బూత్ లెవల్‌లో ప్రతిరోజు శ్రేణులు శ్రమించాలన్నారు. 80సంవత్సరాలు దాటిన వారిని వికలాంగులను గుర్తించి ఒక జాబితాను తయారు చేసి కమీషన్ ఆదేశాల మేరకు వారి ద్వారా ఇంటి వద్ద నుంచే ఓటు వేయించే ప్రక్రియను ప్రచారం చేయాలన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు దండే వెంకట సుబ్బారావు, షైనేని మురళీకృష్ణ, డాక్టర్ కనగాల మధుసూదనప్రసాద్, శివారెడ్డి, వాకా శేషుబాబు, గూడేటి ఎల్లారెడ్డి, జనసేన సమన్వయ కర్త ఊసా రాజేష్, జిల్లా అధ్యక్షురాలు సోమరౌతు అనురాధ, అమ్మిశెట్టి శ్రీరామమూర్తి, విష్ణుమొలకల శ్రీనివాసరావు, ఐదు మండలాల పరిధిలోని రెండు పార్టీల వివిధ విభాగాలకు చెందిన శ్రేణులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ఆంధ్రులకిక.. విముక్తి

- ఐదు కోట్ల ఆంధ్రులకు స్వేచ్ఛా వాయువులు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు
- దరిద్రం వదిలిపోతుంది
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ దవాడే
- రాష్ట్రాభివృద్ధి, భవిష్యత్తు కోసమే ఉమ్మడి పోరు: పురందేశ్వరి
- అయోధ్యలా అమరావతిని నిర్మించుకుందాం: పెమ్మసాని



పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

గుంటూరు, మార్చి 16 (ఆంధ్రజ్యోతి): 'రాష్ట్రంలో గడిచిన ఐదేళ్లుగా దుర్మార్గపు పాలన కొనసాగుతోంది. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అరాచకాలకు పాల్పడటం దారుణం. ఈ రోజుతో ఐదుకోట్ల ఆంధ్రులకు స్వేచ్ఛ లభించబోతోంది' అంటూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు వ్యాఖ్యానించారు. గుంటూరులోని ఓ ఫంక్షన్ హాల్‌లో శనివారం టీడీపీ- జనసేన- బీజేపీ కూటమి గుంటూరు పార్లమెంటు స్థాయి ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణం కోసం రాష్ట్రంలో కూటమి ఏర్పాటు చేసి టీడీపీ- జనసేన- బీజేపీ ఎన్నికల్లో పోటీకి రావడంపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించుకోవాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని కోరారు. పొత్తులో కొన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, రాష్ట్ర ప్రయోజనాల రీత్యా వాటిని అర్థం చేసుకుని, అరమరికలు లేకుండా పనిచేయాలని కార్యకర్తలకు ఆయన సూచించారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ ధావడే మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బీజేపీ- టీడీపీ- జనసేన కూటమి భారీ మెజారిటీతో విజయం సాధించబోతుందన్నారు. జగన్మోహన్‌రెడ్డి అనే శనిగ్రహం నుంచి ఏపీ ప్రజలకు విముక్తి కలగబోతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ గుంటూరు ఎంపీ అభ్యర్థి పెమ్మసాని విజయానికి కూటమిలోని పార్టీలన్నీ ఏకమై గెలిపించాలని కోరారు. మోదీ ఆధ్వర్యంలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తోందని, రాబోయే రోజుల్లో ఏపీని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించడం ఖాయమని అన్నారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి మాట్లాడుతూ చిలకలూరిపేటలో ఎన్‌డీఏ కూటమి ప్రజాగళం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్ కోసం మూడు పార్టీలు కలిసి ఎన్నికల్లో పోటీ చేస్తున్నామన్నారు. ఆదివారం చిలకలూరిపేటలో జరిగే సభ కూటమి విజయానికి తొలి అడుగు అని స్పష్టం చేశారు. టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని మాట్లాడుతూ బీజేపీ నేతలు అయోధ్య నిర్మాణాన్ని చేపట్టినట్లుగా ఏపీ పునర్నిర్మాణానికి సహకరిస్తారని మనసారా కోరుకుంటున్నానన్నారు. రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయం నల్లేరు మీద నడక లాంటిదన్నారు. బీజేపీ, జనసేన కూటమి డబుల్ ఇంజన్ లాగా అభివృద్ధి పథంలో దూసుపోవడం ఖాయం అని ఆశాభావం వ్యక్తంచేశారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి తిరోగమనం ఎలా ఉంటుందో చవిచూడడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. సమావేశంలో జనసేన పీఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, టీడీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు తెనాలి శ్రావణ్‌కుమార్, తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల అభ్యర్థులు మొహమ్మద్ నసీర్, పిడుగురాళ్ల మాధవి, పశ్చిమ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర, బీజేపీ నేత నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

పెమ్మసాని ఆధ్వర్యంలో చేరికలు

టీడీపీ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పలువురు టీడీపీలో చేరారు. తాడికొండ మండలం రావెల గ్రామానికి చెందిన మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మినేని రామచంద్రరావు ఆధ్వర్యంలో 600 కుటుంబాలు నేడు టీడీపీలో చేరాయి. వారికి పసుపు కండువా కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు.

అమరజీవి ఆదర్శం కావాలి: పెమ్మసాని

ధృఢ సంకల్పం వున్న వ్యక్తి ఎంత దూరం అయినా వెళ్లగలరు అనడానికి అమరజీవి పొట్టిశ్రీరాములు నిదర్శనమని పెమ్మసాని అన్నారు. పొట్టి శ్రీరాములు 124వ జయంతి సందర్భంగా గుంటూరులోని హిందూ కళాశాల కూడలిలో వున్న శ్రీరాములు విగ్రహానికి శనివారం ఆయన పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి తరం రాజకీయ నాయకులకు అమరజీవి ఆదర్శమని, ఆయన వ్యక్తిత్వం, రాజకీయం, పోరాటం చూసి చాలా నేర్చుకోవాలని చెప్పారు.అనంతరం గుంటూరు పశ్చిమ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవాలి అన్నారు. కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ టీడీపీ ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర బాబు(నాని), తదితరులు పాల్గొన్నారు.



ఉద్యోగావకాశాలు

➾ గుంటూరు, కొత్తపేటలోని ప్రముఖ డయాగ్నోస్టిక్ సెంటర్‌లో ఫాస్ట్‌గా టైపింగ్ చేయగల లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. సంప్రః 9885690107 AJG-184755

➾ ANDHRA LABS & PATH CARE LABS. M.Sc Bio chemistry, B.Sc MLT. Marketing PRO'S & Receptionist. Experienced 2 to 5 years. Walk in interview. Guntur vari thota 2 nd line old bank Road, kothapeta ,Guntur. AJG-184853

➾ S.M.R. మార్కెటింగ్ Pvt. Ltd. కంపెనీలో పనిచేయుటకు సేల్స్ మేనేజర్స్, ఫీల్డు ఆఫీసర్స్ & Door To Door మార్కెటింగ్ చేసే వారు యువతి, యువకులు కావలెను. ఫోన్ : 9440271577. RK-1396

➾ నర్సరీలో పనిచేయుటకు కంప్యూటర్ నాలెడ్జి గల సేల్స్ గర్ల్స్ కావలెను. శ్రీమణికంఠ నర్సరీ, శిల్పారాము ప్రక్కన, మహాత్మగాంధీ ఇన్నర్ రింగ్ రోడ్ ఫేజ్-2, గుంటూరు. ఫోన్ : 9494964459. SPA-5154

➾ తెనాలిలో RR ఫర్నీచర్ షాపు నందు పనిచేయుటకు యువకులు కావలెను. అర్హత : 10th సంప్రః సెల్ : 9966029044. AJG-184273

➾ గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవం గల మేనేజర్ కావలెను. Q : డిగ్రీ, పీజీ. జీతం : అర్హత, అనుభవం బట్టి కలదు. సంప్రః 70134 95900 AJG-184686

➾ ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు అనుభవంగల స్టీవార్డ్, కెప్టెన్, హౌస్ కీపింగ్ స్టాఫ్, లేడీస్ & జంట్స్, ఎక్స్‌పీరియన్స్ & ఫ్రెషర్స్, బెస్ట్ శాలరి, అకామిడేషన్, సెల్ 9642777765, 9710519999. AJO-183901

➾ గుంటూరు సిటీలో రియల్ ఎస్టేట్ మార్కెటింగ్ కొరకు ఇన్సూరెన్స్ ఏజెంట్స్, విశ్రాంత ఉద్యోగులు (స్టేట్ & సెంట్రల్), RMP డాక్టర్స్, కాలేజ్ PRO'S మ్యారేజ్ బ్రోకర్స్, ఈవెంట్ ఆర్గనైజేషన్స్, గృహిణులు, స్టూడెంట్స్, వివిధ రంగాల మార్కెటింగ్‌వారు, జీతం లేదా కమీషన్. వెంటనే సంప్రః 6281063695 SAAA-704

➾ గుంటూరు, పరిసర ప్రాంతాలలోని పేరేచర్ల, పొత్తూరులలోని ప్రముఖ పారిశ్రామిక సంస్థలు & వడ్డమూడి సమీపంలోని ప్రముఖ మిల్క్ డైరీలో మా సంస్థ అయిన సత్యా ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్ తరుపున పనిచేయుటకు అనుభవము కలిగిన సెక్యూరిటీ ఆఫీసర్స్, సెక్యూరిటీ సూపర్వైజర్స్, సెక్యూరిటీ గార్డ్స్, లేడీ సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. వయస్సు : 23-45 సం॥, ఎత్తు : 05'-05" పైన లేబర్ యాక్ట్ ప్రకారం జీతం. ఆసక్తి గల వారు ఉదయం 11 గం. నుండి మీ ఒరిజినల్ సర్టిఫికెట్స్‌తో సంప్రదించండి. సత్యా ఇన్వెస్టిగేషన్ & సెక్యూరిటీ సర్వీసెస్, బృందావన్ గార్డెన్స్, పార్కడైజ్ రెస్టారెంట్ ప్రక్కన, గుంటూరు. ఫోన్ : 70951 25556, 0863-2951838. NAM-478

➾ Wanted exp. Field Supervisor and Staff for LADKART (E-commerce) Ph: 9542663667 Loc: Tenali. AJH-1741

వధువు కావలెను

➾ బ్రాహ్మణ M.Com, 36, 5'3", ప్రైవేటు జాబ్, తల్లిదండ్రులు లేని వరుడికి అందమైన డిగ్రీ చదివిన వధువు కావలెను. సంప్రః 94929 86151 AJG-184688

➾ కాపు, 5'7", బి.టెక్, ప్రైవేటు జాబ్, హైదరాబాద్‌లో సెటిల్ అయిన వరుడికి 5'2", ఎత్తు గల అందమైన వధువు కావలెను. సంప్రః 94929 86151. AJG-184689

రియల్ ఎస్టేట్

➾ గుంటూరు సిటీకి అతి సమీపంలో లాం గ్రామం నందు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ దగ్గర సువర్ణ కుటీర్ డెవలపర్స్ వారి 18వ CRDA అప్రూవుడ్ వెంచర్ చ.గ. 10,000 మాత్రమే. బ్యాంకు లోను, 20%+తో బై బ్యాక్ సౌకర్యం కలదు. సంప్రః 88868 55355, 88863 55955 AJG-184754

➾ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, వెనిగండ్ల, అగతవరప్పాడు, పెదకాకాని, కొప్పురావూరు, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ. సంప్రః జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత ఫోన్ : 73823 96677 SAAA-700

PLOT FOR SALE

➾ చ.గజం రూ. 3,999/- మాత్రమే. గుంటూరు కార్పొరేషన్ లిమిట్స్‌కి దగ్గరలో బుడంపాడు-నారాకోడూరు మధ్యలో వెంచర్ 171 చ.గ. ప్లాట్స్, 24 గం. రవాణా సౌకర్యం. సంప్రః 83175 28192 SAAA-8289

బిల్డింగ్ అమ్మకము

➾ తెనాలి సంగం జాగర్లమూడిలో 156 చ.గ.లలో నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశానికి సిద్ధంగా ఉన్న కొత్త బిల్డింగ్ అమ్మకమునకు కలదు. సంప్రః 9949619655, 9292453773. AJG-184266

FLAT FOR SALE

➾ 4250 Sq.Feet, 4 BHHKDY + 3 Cars Parking, Flats for Sale. Near Kanaka durgama vaaradhi, Tadepalli. Phone No : 9246495788 /99 AJG-184692

➾ గుంటూరు, A.T. అగ్రహారం 5/2 సాహితీ అపార్ట్‌మెంట్ (2008) నందు గ్రౌండ్ ఫ్లోర్ - G2, 1030 చదరపు అడుగుల వెస్ట్ ఫేస్ ఫ్లాట్, కారు పార్కింగ్ ఉన్నది అమ్మబడును. 30 లక్షలు, సంప్రః 9885 789 117, 9989 5929 58. AJG-184753

➾ గుంటూరు ఇన్నర్ రింగ్ రోడ్డు, భగత్‌సింగ్ బొమ్మ దగ్గర, అగతవరప్పాడు, రెడీ టూ ఆక్యుపై 3BHK-2400 Sft, 2BHK - 1150 Sft, ఫుల్లీ ఫినిష్డ్ లగ్జరీ ఫ్లాట్స్ అమ్మకం, సంప్రః 9490960449. AA-738

అద్దెకు

కమర్షియల్

➾ తెనాలి బుర్రిపాలెం రోడ్‌లో గుప్తా కాలేజ వద్ద 1 ఎకరం విస్తీర్ణంలోని బిల్డింగ్ స్కూల్స్ / కాలేజ / హాస్టల్స్‌కు అనువైనది. అమ్మకం / అద్దెకు. సంప్రః 9440220551, 85005 14024 AJG-184560

➾ గుంటూరు జిన్నాటవర్ సెంటర్‌లోని ది ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ బిల్డింగ్ నందు 2వ ఫ్లోర్లో 20X20 ఆఫీస్ స్పేస్ ఖాళీగా ఉన్నది. అద్దెకు కావలసిన వారు సంప్రదించండి : 0863-2220092. AAA-8719

సర్వీసెస్

➾ O.P. Chambers Available for Dermtaologist / Medical Oncologist / Gynecalogist in Famous Hospital, Guntur. 24X7 I.C.U, O.T and advance cathlab facilites, Contact : 8069425791 AJG-184691

పోయినవి

➾ ఈమని నాంచారయ్య S/o. వెంకటేశ్వర్లు (లేటు), Flat No: 103, 2nd Floor, Sri Chaitanya Homes శ్రీనివాసరావుపేట, 3వ లైను, గుంటూరు. నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ J5073484 ది. 16.02.2024వ తేదిన ఇల్లు మారుతుండగా పోయినది. కావున దొరికిన వారు ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు. సెల్ : 93472 79960. RK-1398

బిల్డింగ్ డిమాలిష్

➾ పాత బిల్డింగ్స్, పెంకుటిళ్ళు, రేకుల షెడ్లు, పగలకొట్టబడును మరియు పాత కలప, ఐరన్ రేకులు, సిమెంట్ రేకులు కొనబడును. ఫోన్ : 9849481424, 80746 77449. AJG-184731

➾ పాత బిల్డింగ్‌లు, పెంకుటిల్లు, రేకుల షెడ్‌లు పగుల గొట్టబడును. పాత కలప, కిటికీలు, పాత ఐరన్ కొనబడును. వెంటనే సంప్రః 97032 90782, 9700442419 SAAA-703

చెదల నివారణ

➾ చెదపురుగులు, బొద్దింకల నివారణ 5 సం॥ గ్యారంటీ. AN ISO 9001-2015 సర్టిఫైడ్ కంపెనీ లాన్సర్ పెస్ట్ కంట్రోల్, పట్నం బజార్, గుంటూరు. ఫోన్ : 8978672824, 9848131213 SAAA-702

లీకేజీ సమస్యలా?

➾ బాత్ రూమ్ లీకేజ గోడలపై చెమ్మ, శ్లాబ్ లీక్, శ్లాబ్ క్రాక్స్, వాటర్ ట్యాంకర్ లీక్, సంప్స్ లీక్, వాల్‌క్రాక్స్ ఎటువంటి లీకేజిపైనా 100% గ్యారంటీతో కెమికలింగ్ చేయగలము. సంప్రః 9642458892 AJG-184500

SHARES

➾ షేర్ మార్కెట్ & మ్యూచువల్ ఫండ్స్ (బేసిక్స్, ఫండమెంటల్స్ & టెక్నికల్) ట్రైనింగ్ కోర్సు (రెగ్యులర్ / సండే బ్యాచ్) ఫ్యాకల్టి బై NSE సర్టిఫైడ్ మార్కెట్ ప్రొఫెషనల్, GNT, Cont: 98851 35323. RK-1353

జ్యోతిష్యాలయము

➾ కోయ పూజారి ఎటువంటి సమస్యలకైనా ఫోన్ లోనే పరిష్కారం చెప్పబడును. కుటుంబం, లక్ష్మీ నిలకడ, భార్యభర్తల గొడవలు, ప్రేమ, పెళ్లి సంతానం విద్య ఉద్యోగం, ఆరోగ్యం ఏ సమస్యలకైనా 9 రోజుల్లో పరిష్కారం. సంప్రః 99 63 14 71 72 SAAA-709

ఆయుర్వేదం

➾ అంగస్తంబన లేకపోవటం, సెక్స్‌లో ఎక్కువసేపు చేయలేకపోవడం, అంగం లావుగా, దృఢంగా, బలంగా ఉండుటకు మూలికావైద్యం. వయస్సు పైబడిన వారు కూడా వాడవచ్చు. డా.సిహెచ్.రామకృష్ణ. VJA. సెల్ : 84650 56299 AJB-1038

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనల కొరకు ఈ క్రింది నెంబరును సంప్రదించగలరు

99854 03281

సమయం : ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 06:00 గం॥ల వరకు (సోమవారం నుండి శనివారం వరకు)

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి



ప్రజాగళం సభను జయప్రదం చేయాలి: కన్నా

సత్తెనపల్లి, మార్చి 16: చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి వద్ద ఈనెల 17వ తేదీ టీడీపీ, జనసేన, బీజేపీ ఆధ్వర్యంలో జరిగే ప్రజాగళం బహిరంగ సభకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కన్నా లక్ష్మీనారాయణ శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్రాభివృద్ధి కోసం మూడు పార్టీలు కలసి రానున్న ఎన్నికల్లో పోటీ చేయనున్న నేపథ్యంలో జరుగుతున్న సభ రాష్ట్ర భవిష్యత్‌ను నిర్దేశించనుందన్నారు. మూడు పార్టీల ఉమ్మడి పొత్తు ద్వారానే రాష్ట్ర ప్రయోజనాలు నెరవేరతాయన్నారు. ఈ సభ ద్వారా టీడీపీ అధికారంలోకి రావటం ఖాయమన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్‌లు పాల్గొంటున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరు పాల్గొని సభ విజయవంతంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

నియంత పాలన మరో 45 రోజులే : ప్రత్తిపాటి



చిలకలూరిపేట అర్బన్, మార్చి 16: దేశ చరిత్రలో ఏ పాలకుడు చేయని రీతిలో రాష్ట్ర ప్రజలను పీడించుకు తిన్న జగన్ నియంతృత్వ పాలనకు గడువు మరో 45 రోజులేనని మాజీమంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఈ సందర్భం, అవకాశం కోసమే ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ప్రజలు జగన్ బృందానికి తగిన గుణపాఠం చెప్పటం ఖాయమన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదల సందర్భంగా మీడియాతో మాట్లాడిన ప్రత్తిపాటి జగన్ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. కోడ్ ప్రకటనతో వైసీపీ ప్రభుత్వం దమనకాండకు అడ్డుకట్ట పడిందని, ఈ రూపంలో ప్రజలకు కొంత ఊరట లభించిందన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించాలని ప్రత్తిపాటి పిలుపునిచ్చారు. జగన్ ఐదు సంవత్సరాల విధ్వంసక పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారని, ఎస్సీ, ఎస్టీల 28 పథకాలు, బీసీల పథకాలు 30, మైనార్టీలకు చెందిన 11 సంక్షేమ పథకాలను రద్దు చేసిన జగన్ పాలనకు ముగింపు పలికే సమయం ఆసన్నమైందన్నారు. జగన్‌రెడ్డికి ఓటు వేయవద్దని సొంత చెల్లెలు చెపుతుందన్నారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచే కాదు ఈ రాష్ట్రం నుంచి కూడా ప్రజలు జగన్‌రెడ్డిని తరిమి కొట్టబోతున్నారని ప్రత్తిపాటి స్పష్టం చేశారు.

మాకొద్దీ అడ్డగోలు వైసీపీ పాలన

- 1551వ రోజుకు చేరుకున్న రైతుల ఆందోళనలు



మందడం రైతు ధర్నా శిబిరంలో బిల్డ్ అమరావతి అంటూ నినాదాలు చేస్తున్న రైతులు

తుళ్ళూరు, మార్చి 16: మాకొద్దు అడ్డగోలు వైసీపీ పాలన అని రాజధానికి 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, రైతు కూలీలు మహిళలు చేస్తున్న ఆందోళనలు, నిరసన దీక్షలు 1551వ రోజుకు చేరుకున్నాయి. ఈ సదర్భంగా రైతు ధర్నా శిబిరాల నుంచి వారు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం నీటి ప్రాజెక్టు పూర్తి చేయకుండా తాత్సారం చేస్తూ వచ్చారన్నారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రవేటు పరం అవుతుంటే సీఎం జగన్‌రెడ్డి నోరు మెదపటం లేదన్నారు. ఏ ప్రాజెక్టు పూర్తి చేయలేదన్నారు. రాష్ట్రంలో ఈ ఐదేళ్లలో ఎటువంటి అభివృద్ధి కనబడటం లేదన్నారు. అప్పుల మాత్రం లక్షల కోట్లలో కనబడుతున్నాయన్నారు. అమరావతి నిర్వీర్యంతో రాష్ట్ర భవిష్యత్ ప్రశ్నార్థకమైందన్నారు. మూడు రాజధానులతో ఆంధ్రప్రదేశ్ ఉనికికే ప్రమాదం ఏర్పడిందన్నారు. అమరావతే స్థిరమైన రాష్ట్ర ఏకైక రాజధాని అని పేర్కొన్నారు. హైకోర్టు తీర్పును అమలు చేసి చిత్తశుద్ధిని సీఎం జగన్‌రెడ్డి చాటుకోవాలన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29 గ్రామాలతో పాటు తాడికొండ, మంగళగిరి నియోజకవర్గాల్లో ఆందోళనలు కొనసాగాయి.

దోచుకొని దాచుకోవడం వైసీపీ నేతల నైజం

- 500 ఎకరాలు ఆక్రమణకు గురైనా దిక్కులేదు
- గ్రావెల్ తరలించేది ఎమ్మెల్యే మనుషులే
- మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ పెదపిచ్చయ్య ఆవేదన



మార్కెట్ యార్డు అధికారికి రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న నడికూడి మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ తగుళ్ల పెదపిచ్చయ్య

పిడుగురాళ్ల, మార్చి 16: ముప్పై ఏళ్లుగా నా సేద్యంలో వున్న పొలాన్ని కూడా కొందరు వైసీపీ నేతలు లాగేసుకున్నారు. నా వద్ద అన్ని ఆధారాలు వున్నాయని చెబుతున్నా పట్టించుకోలేదు. గురజాల నియోజకవర్గంలో అంతా ఒకరిదే పెత్తనం అంటూ నడికూడి మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్, బీసీ సామాజికవర్గనేత, వైసీపీకి చెందిన తగుళ్ల పెదపిచ్చయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం మార్కెట్ యార్డులో అధికారులకు తన రాజీనామా పత్రాన్ని అందజేశారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఏళ్లుగా వైసీపీ కోసం పని చేస్తున్నా. మా గ్రామ సర్పంచ్‌ని కూడా గెలిపించుకున్నా ఎటువంటి ఉపయోగం లేదు. కనీసం చిన్నపని కూడా చేయించుకోలేకపోతున్నాం. నాలుగు ఎకరాలు లీజుకు తీసుకొని 170 ఎకరాల్లో మట్టి తోలేసుకుంటున్నారని తెలిపారు. గురజాలలో తహసీల్దారు ఆఫీసులో రికార్డులన్నీ అమ్మేసుకుంటారు అని ఆరోపించారు. నియోజకవర్గంలో సీనియర్‌లకు గౌరవం లేదు.. కనీసం పాఠశాల వాచ్‌మెన్‌ను, అంగన్‌వాడీని మార్చుకునే హక్కు లేనప్పుడు పార్టీలో కొనసాగటమెందుకో అర్థంకావడం లేదు. సర్పంచ్ చెప్పినా కూడా చేయకుండా మరొకరు చెబితే ఆ పనులు చేయడం ఎంతో బాధించింది. నియోజకవర్గంలో 500 ఎకరాల భూములు దోచుకుంటున్నా దిక్కేలేదు. గురజాలలో అంతా ఒక్కరిదే పెత్తనం. నియోజకవర్గం మొత్తం మట్టి తోలకాలు జరిపించేది ఎమ్మెల్యే కాసు మనుషులేనని అందరికీ తెలిసిందేనన్నారు. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో వుంటున్నా ఇంతటి అగౌరవం, అరాచకం ఎన్నడూ చూడలేదని పెదపిచ్చయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం తాను ఏ పార్టీలో చేరడం లేదని, తరువాత నిర్ణయాన్ని వెల్లడిస్తానని పెదపిచ్చయ్య వివరించారు.

అప్పుడే ఉల్లం'ఘనులు'

- పొన్నూరులో జడ్పీ అతిథిగృహంలో పార్టీ కార్యకలాపాలు
- వెనిగండ్లలో వలంటీర్లతో వైసీపీ అభ్యర్థి అంబటి సమావేశం
- నరసరావుపేటలో ఎమ్మెల్యేతో వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగుల భేటీ



వైసీపీ అభ్యర్థి అంబటి మురళితో కలిసి పొన్నూరులో సిద్ధం ప్లకార్డులు ప్రదర్శిస్తున్న వలంటీర్లు, నరసరావుపేట ఎమ్మెల్యేని కలిసిన వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులు



కోడ్ వచ్చిన తర్వాత కూడా పెదకాకాని మండలం వెనిగండ్లలో వలంటీర్లతో సమావేశం నిర్వహించిన పొన్నూరు అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ

గుంటూరు సిటీ, మార్చి 16: ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి వచ్చిన రోజే ఉల్లంఘనకు తెరలేచింది. షెడ్యూల్ విడుదలైన తర్వాత ఉమ్మడి గుంటూరు జిల్లాలో అధికారులు, రాజకీయ నాయకులు నియమావళిని త్రోసిరాజన్నారు. పొన్నూరు పంచాయతీరాజ్ అతిథి భవనాన్ని కొద్దిరోజులుగా అధికార వైసీపీ కార్యకలాపాలకు వినియోగిస్తున్నారు. శనివారం మధ్యాహ్నం అక్కడ వలంటీర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వైసీపీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా పరిషత్‌కు చెందిన అతిథి గృహంలో పార్టీ బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి పూర్తిగా పార్టీ కార్యాలయంలా మార్చేశారు. కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత కూడా ఈ అతిథిగృహంలో పార్టీ కార్యకలాపాలు జరుగుతున్నా జిల్లా పరిషత్ అధికారగణం నిమ్మకు నీరెత్తినట్లుగా చూస్తూ ఉండిపోయింది. స్థానిక జడ్పీటీసీ తన సోదరుడు పేరుతో పంచాయతీరాజ్ అతిథి గృహాన్ని అద్దెకు తీసుకుని పార్టీ కార్యక్రమాలకు వినియోగిస్తున్నట్లు తెలుస్తోంది. ముందస్తు ప్రణాళికతోనే గెస్ట్‌హౌస్‌ను ప్రయివేటు వ్యక్తులకు కట్టబెట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రయివేటు వ్యక్తికి అద్దెకు ఇచ్చాం కాబట్టి అక్కడ ఏమి జరిగినా తమకు సంబంధం లేదన్న వాదనను పాలక వర్గంలోని కొందరు వాదిస్తున్నారు. అత్యంత వివాదాస్పదంగా మారిన ఈ వ్యవహారంలో జిల్లా పరిషత్ ఉన్నతాధికారులు కొంత ఉదాసీనత పాటిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. అధికారులు చూసీ చూడనట్లు వదిలేయడం వల్లే పంచాయతీ రాజ్ అతిథి గృహాన్ని పార్టీ కార్యాలయంగా మార్చేశారని ప్రతిపక్ష నేతలు విమర్శిస్తున్నారు. శనివారం సాయంత్రం అతిథి గృహంలో జరిగిన కార్యక్రమంపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. గుంటూరు జిల్లా పెదకాకాని మండలం వెనిగండ్లలోని మైత్రి కల్యాణ మండపంలో మండలంలోని వలంటీర్లతో పొన్నూరు అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ఎన్నికల కోడ్ వచ్చిన తర్వాత సమావేశం నిర్వహించడం చర్చనీయాంశమైంది. కోడ్ వచ్చిన తర్వాత సమావేశం జరిగినా అధికారులు పట్టిం చుకోకపోవడంతో ప్రత్యర్థి పార్టీల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

స్వామి భక్తిని చాటిన ఉద్యోగులు

నరసరావుపేటలో వైద్య, ఆరోగ్యశాఖలో పనిచేసే కొందరు ఉద్యోగులు శనివారం సాయంత్రం అక్కడ ఎమ్మెల్యేను కలవటం వివాదాస్పదంగా మారింది. ఉద్యోగాలు క్రమబద్ధీకరణ చేసారంటూ కృతజ్ఞతలు తెలిపేందుకు ఎమ్మెల్యే వద్దకు వెళ్లినట్లుగా ఫొటోలు విడుదల య్యాయి. 'థాంక్యూ సీఎం సర్'అంటూ ఉద్యోగులు ప్లకార్డులు చేబూని ఎమ్మెల్యేతో ఫొటోకి ఫోజులిచ్చారు. కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత ఉద్యోగులు ఎమ్మెల్యేను కలవటంతో ప్రతిపక్ష పార్టీ సోషల్ మీడియాలో ఆ ఫొటోలను షేర్ చేసింది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.4.20
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	111, 119,130
చికెన్ విత్ స్కిన్	210.00
చికెన్ స్కిన్ లెస్	220.00



ప్రజలకు అభివాదం చేస్తున్న శ్రీకృష్ణ దేవరాయలు, బ్రహ్మారెడ్డి

పల్నాడును మరింత అభివృద్ధి చేస్తాం

● టీడీపీ నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి శ్రీకృష్ణదేవరాయలు

కారంపూడి, మార్చి 16 : టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే పల్నాడు ప్రాంతాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. పట్టణంలోని ఉన్నం రాఘవయ్య కాంప్లెక్స్‌లో శుక్రవారం రాత్రి జరిగిన టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన నియోజకవర్గ ఇన్‌చార్జి బ్రహ్మారెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. మరోమారు పల్నాటి ప్రజలు తనను ఆశీర్వదిస్తే వరికపూడిశెల ప్రాజెక్ట్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. కాగా కారంపూడికి వచ్చిన శ్రీకృష్ణదేవరాయలు, బ్రహ్మారెడ్డికి టీడీపీ, జనసేన నేతలు ఘనంగా స్వాగతం పలికారు. ఒప్పిచర్ల నుంచి కారంపూడి వరకు ప్రచారరథంపై శ్రీకృష్ణదేవరాయలు, బ్రహ్మారెడ్డి ప్రజలకు అభివాదం చేశారు. నేతలు వారిని గజమాలతో ఘనంగా సన్మానించారు.

భారీగా టీడీపీలో చేరికలు

కారంపూడి, పేటసన్నిగండ్ల గ్రామాలకు చెందిన వైసీపీ నేతలు శుక్రవారం రాత్రి ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. శ్రీకృష్ణదేవరాయలు, బ్రహ్మారెడ్డి వారికి పార్టీ కండువాను కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో సొసైటీ మాజీ చైర్మన్ ఉన్నం శ్రీనివాసరావు, రవి, ఉన్నం శ్రీను, ఎంపీటీసీ గాడిపర్తి పూర్ణయ్య, నర్సింగ్ నాగేశ్వరరావు, మేకపోతు శ్రీనివాసరెడ్డి, గమిడి మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు చిరుమామిళ్ల మధుబాబు, డాక్టర్ ఉన్నం నాగమల్లికార్జునరావు, కర్నా సైదారావు, రామాంజినేయులు, శెట్టి హనుమంతురావు, పంగులూరి అంజయ్య, పుల్లయ్య, గోళ్ల సురేష్ యాదవ్, మాజీ ఎంపీపీ జాస్తి గంగారావు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నేతల విగ్రహాలకు ముసుగులు

పిడుగురాళ్ల, మార్చి 16 : రాష్ట్రంలో ఎన్నికల్ కోడ్ అమలులోకి రావడంతోనే అధికారులు అప్రమత్తమయ్యారు. శనివారం సాయంత్రమే పట్టణంలోని ఐలాండ్ సెంటర్‌లో ఉన్న దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య విగ్రహానికి మున్సిపల్ సిబ్బంది పట్టలు కప్పేశారు. ఇదే తరహాలో మరికొన్ని పార్టీల నాయకుల విగ్రహాలు కూడా కనిపించకుండా పట్టలు కప్పేందుకు సంసిద్ధమయ్యారు. ఆదివారం నుంచి పార్టీల బ్యానర్లు, ఫ్లెక్సీలు, జెండాలను తొలగించాల్సిందిగా ఆయా పార్టీల నేతలకు అధికారులు తెలియజేశారు. పోలీసులు పట్టణంలో కవాతు నిర్వహించి ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకుసహకరించాలని కోరారు.

మాచర్ల టౌన్, మార్చి 16 : ఎన్నికల కోడ్ ప్రకటించడంతో శనివారం పట్టణంలోని పలు రాజకీయ పార్టీల నేతలకు మున్సిపల్ శాఖ ఆధ్వర్యాన ముసుగులు కప్పారు. రింగురోడ్డు, పార్కు సెంటర్, బస్టాండ్ తదితర ప్రాంతాల్లోని వైఎస్ఆర్, ఎన్టీఆర్ తదితర రాజకీయ నేతల విగ్రహాలకు క్లాత్ చుట్టారు.

24 గంటల్లోగా ఫ్లెక్సీలను తొలగించాలి

రెంటచింతల, మార్చి 16 : ఎన్నికల కోడ్(నియామళి)అమలులోకి వచ్చినందున 24 గంటల్లోగా ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని ఎన్నికల ప్రవర్తనా నియామావళి అమలు అధికారి పి.శంకరరావు ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల్లో వివిధ రకాల ఫోటోలను తొలగించారని, నేతల విగ్రహాలకు ముసుగులు వేయాలని చెప్పారు.

టీడీపీలో భారీగా చేరికలకు సంసిద్ధం

పిడుగురాళ్ల, మార్చి 16: గురజాల నియోజకవర్గంలోని పలువురు వైసీపీ ముఖ్యనేతలు ఆ పార్టీకి రాజీనామా చేసేందుకు సంసిద్ధంగా ఉన్నారు. ఇప్పటికే నడికూడి మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్, బీసీ సామాజికవర్గ ముఖ్యనేత రాజీనామా ప్రకటించగా అదే బాటలో దాచేపల్లికి చెందిన మరికొందరు ముఖ్యనేతలు ఉన్నారు. పిడుగురాళ్ల మండలంలోని సొసైటీ అధ్యక్షులు, పలువురు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు, కౌన్సిలర్లు, దేవాలయ కమిటీలో పదవులున్న మరికొంతమంది నేతలు కూడా వైసీపీకి రాజీనామా బాటలో ఉన్నారు. అంతేకాకుండా కొందరు ఆర్యవైశ్య ప్రముఖులు కూడా టీడీపీకి మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నారు. ఈ మేరకు ఆయా నేతలు గురజాల టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావును కలిసి సంఘీభావం తెలిపారు.

నేడు ప్రజాగళం బహిరంగసభకు తెలుగు తమ్ముళ్లు

పిడుగురాళ్ల, మార్చి 16 : చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో ఆదివారం జరుగనున్న ప్రజాగళం బహిరంగసభకు గురజాల నియోజకవర్గం నుంచి భారీగా టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు తరలివెళ్లేందుకు సంసిద్ధంగా ఉన్నారు. గురజాల నియోజకవర్గ అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావు శనివారం పలు గ్రామాల పార్టీ నేతలతో సమీక్ష నిర్వహించి గ్రామాల వారీగా వాహన ఏర్పాట్లను పార్టీ నేతలు పాండురంగ శ్రీను, గండికోట వెంకటేశ్వర్లు, బడిగుంచల వెంకటేశ్వర్లు, జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, బెల్లంకొండ భద్రి, అడపా శ్రీను, వడ్డవల్లి సర్వేశ్వరరావు, కనిగిరి శ్రీను, కొమ్మినేని రామచంద్రరావు, షేక్ బాబావలి, సయ్యద్ అమీర్‌అలి, పణితి రవి తదితర నేతలతో పర్యవేక్షించారు. పిడుగురాళ్ల ఆర్టీసీ డిపో నుంచి 30 బస్సులతో పాటు పలు ప్రైవేటు, సొంత వాహనాలతో సుమారు 25 వేల మందికిపైగా నియోజకవర్గం నుంచి సభకు హాజరుకానున్నారు.

● క్రోసూరు, మార్చి 16 : చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడి గ్రామం వద్ద జరగనున్న జనగళం బహిరంగ సభకు క్రోసూరు మండలం నుంచి వేలాదిగా జనం తరలిరావాలని పలువురు టీడీపీ నాయకులు పిలుపునిచ్చారు. టీడీపీ నాయకులు కాంద్రు కాశయ్య, నలజాల సదాశివరావు, ఏపూరి నాగేశ్వరరావు, అనుముల వెంకట రామిరెడ్డి, దుద్దుల యోహాన్, మన్నెం శ్రీనివాసరావు, నలజాల కోటేశ్వరరావు, తోకా వెంకటరావు, రామయ్య విలేకరులతో మాట్లాడారు.

● బెల్లంకొండ, మార్చి 16 : తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడిగా చిలకలూరిపేటలోని బొప్పూడి వద్ద నిర్వహిస్తున్న ప్రజాగళం భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల బీసీ సంఘం అధ్యక్షుడు గుంజా గంగారావు అన్నారు. సభకు మండలం నుంచి 10 వేల మంది తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు గుడిసె కొండయ్య, ఓర్చు రాంబాబు, గుంజా శివ, రామకృష్ణ, బంగారయ్య, లక్ష్మయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● కారంపూడి, మార్చి 16 : చిలకలూరిపేట సభను జయప్రదం చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి హనుమంతురావు పిలుపునిచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆదివారం జరగనున్న ఈ సభకు కారంపూడి నుంచి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆయన వెంట బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడు పువ్వాడ శ్రీనివాస్, గుమ్మడి నాసరయ్య ఉన్నారు.

● దుర్గి, మార్చి 16 : చిలకలూరిపేటలో ఆదివారం నిర్వహించనున్న సభను జయప్రదం చేయాలని టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు కోరారు. పార్టీ నేతలు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు.

● రాజుపాలెం, మార్చి 16 : చిలకలూరిపేట సమీపంలోని బొప్పుడిలో ఆదివారం జరగనున్న భారీ బహిరంగ సభకు మండలంలోని దళితులు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయ వంతం చేయాలని ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు శనగపూల వెంకయ్య పిలుపునిచ్చారు. మండలంలోని రాజుపాలెం గ్రామంలో ఉన్న మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెంకయ్య మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై ప్రధానమంత్రి కీలక ప్రకటన చేసే అవకాశం ఉందన్నారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచ్ వాసా వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు గుండెల ఆదాం, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి గడిపర్తి ఏసురాజు ఉన్నారు.

● బెల్లంకొండ, మార్చి 16 : తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడిగా బొప్పూడి వద్ద నిర్వహిస్తున్న ప్రజాగళం భారీ బహిరంగ సభను మండల బీసీ నాయకులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు విజయవంతం చేయాలని మండల బీసీ సంఘం అధ్యక్షుడు గుంజా గంగారావు పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ నేతలు గుడిసె కొండయ్య, ఓర్చు రాంబాబు, గుంజా శివ, రామకృష్ణ, బంగారయ్య, లక్ష్మయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చంద్రవంక హైలెవల్ బ్రిడ్జి ప్రారంభం

మాచర్లటౌన్, మార్చి 16 : పట్టణంలోని 29వ వార్డులో రూ.86 లక్షలతో నూతనంగా నిర్మించిన చంద్రవంక హైలెవల్ బ్రిడ్జిని శనివారం ప్రభుత్వ విప్, వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాచర్ల శాసనసభ్యుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రారంభించారు. అలాగే రూ.2.25 కోట్లతో నిర్మించిన చంద్రవంక లోలెవల్ కాజువే, అప్రోచ్ రోడ్డును కూడా ఆయన ప్రారంభించారు. వైసీపీ నేతలు పాల్గొన్నారు.

వైభవంగా బ్రహ్మంగారి తిరునాళ్ల

వెల్దుర్తి, మార్చి 16 : మండలంలోని మండాదిలో శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల సందర్భంగా శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు జరిపారు. ప్రత్యేక అలంకరణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. సాయంత్రం పురవీధుల్లో ఊరేగించారు. మధ్యాహ్నం నుంచి అన్నదానం జరిపారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

పొట్టి శ్రీరాములుకు ఘన నివాళులు



పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులర్పిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ నేతలు

సత్తెనపల్లి, మార్చి 16 : ఆంధ్ర రాష్ట్రం కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు అని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని టీడీపీ ప్రజా వేదికలో, గాంధీ బొమ్మ సెంటర్‌లో కన్నా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రజా వేదికలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి కన్నా, టీడీపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గాంధీ బొమ్మ సెంటర్‌లో పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చౌట శ్రీనివాసరావు, కటకం రామకృష్ణ, ఆతుకూరి నాగేశ్వరరావు, ఆళ్ళ సాంబయ్య, మక్కపాటి రామచంద్రరావు, దూపగుంట్ల జానకి రామారావు, యక్కల సుబ్బారావు, అన్నా సుమన్, బండారు నాగరాజు, పూజల వెంకట కోటయ్య, వడ్డవల్లి రఫీ, రాంబో బుడే, కోమటినేని శ్రీనివాసరావు, గుంటుపల్లి నాగేశ్వరరావు, సయ్యద్ పెద కరిముల్లా, దూదేకే, బడుగల సుబ్బారావు, బలిజేపల్లి సురేష్ కుమార్ పాల్గొన్నారు. కాగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తాలూకా సెంటర్‌లో పొట్టి శ్రీరాములు జయంతిని నిర్వహించారు. ఆయన విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మద్ది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆర్యవైశ్య నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైసీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి అంబటి రాంబాబు, ఆ పార్టీ నేతలు పాల్గొన్నారు.

● కారంపూడి, మార్చి 16 : కారంపూడిలోని గాంధీ బొమ్మ సెంటర్లో శనివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యాన పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద నుంచి శ్రీరాములు చిత్రపటంతో ఊరేగింపుగా గాంధీ బొమ్మ సెంటర్‌కు చేరుకున్నారు. శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కొబ్బరికాయలు కొట్టారు. ఈ కార్యక్రమంలో వాసవీ కన్యకా పరమేశ్వరి దేవస్థాన అధ్యక్షుడు చీతిరాల వెంకటకోటేశ్వరరావు, కార్యదర్శులు యక్కల వెంకటేశ్వర్లు, కొత్తా బ్రహ్మేశ్వరరావు, సూరె సుబ్రహ్మణ్యం, ఉప సర్పంచ్ సూరె అంకారావు, గుండా శ్రీనివాసరావు, ఎస్‌పీఆర్ కృష్ణ, పొలిశెట్టి మల్లికార్జునరావు, భవిరిశెట్టి రామారావు, ఆతుకూరి గోపి, ఊటుకూరి రాము, కిషోర్, కొత్తా నరసింహారావు, జిల్లా కార్యదర్శి వెచ్చా వరలక్ష్మణరావు, కజ్జం పెద ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

●దుర్గి, మార్చి 16 : దుర్గిలో శనివారం పొట్టి శ్రీరాములు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు కాసుల లక్ష్మీనారాయణ, చిట్టిప్రోలు అమరేశ్వరరావు, కాసుల శ్రీనివాసరావు, కొత్తా పూర్ణచంద్రరావు, గంగశిల రాఘవ, కపలవాయి చందు పాల్గొన్నారు.

● పిడుగురాళ్ల, మార్చి 16 : పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆంధ్ర రాష్ట్ర అవతరణకు పొట్టి శ్రీరాములు చేసిన త్యాగాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాండురంగ శ్రీను, వడ్డవల్లి సర్వేశ్వరరావు, కనిగిరి శ్రీను, కోట హరి, షేక్ బాబావలి, ఎస్ఆర్ఎంటి సుబ్బారావు, చేగు రమేష్, వల్లంబొట్ల వెంకట నాగేశ్వరరావు, వల్లంబొట్ల అమర్, పలుచూరి ధనుంజయ,



పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమంలో పాల్గొన్న యరపతినేని నిఖిల్ తదితరులు

ఎల్‌వీఆర్, పణితి రవి, చెన్నారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

● రెంటచింతల,మార్చి 16 : రెంటచింతల రామాలయం సెంటర్‌లో శనివారం ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు ఏచూరి వెంకట సైదయ్య ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత శ్రీరాములు విగ్రహానికి ఎంపీపీ పి.సంపూర్ణమ్మ పూలమాలలు వేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దాసరి చౌడేశ్వరీ, నాళం పెదబాబు, విద్యావేత్త శ్రీనివాసరావు, రమణారెడ్డి, కాశిరెడ్డి, గుండా రాము, పల్లెర్ల నాగిరెడ్డి, నీలా సత్యనారాయణ, ఎనిగండ్ల కోటేశ్వరరావు, రాజు పాల్గొన్నారు.

● నకరికల్లు, మార్చి 16 : పొట్టి శ్రీరాములు స్ఫూర్తి, త్యాగ నిరతి నేటి తరానికి ఆదర్శనీయమని ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఎల్.లలిత అన్నారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా చేజర్ల జడ్పీ హైస్కూల్‌లో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీ.మల్లిక, సీహెచ్ వెంకటేశ్వర్లు, ఏసీహెచ్ వెంకటరా వు, ఎస్కే మస్తాన్‌వలి, ఎస్కే హబీ, గౌస్, బీ.సుందరరావులు పాల్గొన్నారు.

చంద్రబాబు ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యం : కన్నా

సత్తెనపల్లి, మార్చి 16 : టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ద్వారానే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలోని రఘురామ్ నగర్‌లో గల ప్రజా వేదికలో శనివారం కన్నా ఆధ్వర్యంలో పది వైసీపీ కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారికి కన్నా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మాజీ సర్పంచ్ కట్టా రమేష్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

టీడీపీ నాయకుడిని పరామర్శించిన కన్నా నాగరాజు

సత్తెనపల్లి రూరల్, మార్చి 16 : మండలంలోని కట్టమూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు మందడి శ్రీనివాసరావు ఇటీవల ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనంపై నుంచి పడ్డాడు. దీంతో ఆయన కాలుకు తీవ్ర గాయమై పట్టణంలోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్నాడు. గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు ఆస్పత్రికి వెళ్ళి శ్రీనివాసరావును పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

ఘనంగా శ్రీనేతి వెంకన్న స్వామి తిరునాళ్ల

రాజుపాలెం, మార్చి 16 : మండలంలోని దేవరంపాడు కొండపై ఉన్న శ్రీ నేతి వెంకన్న స్వామి మొదటి శనివారం తిరునాళ్ల ఘనంగా నిర్వహించారు. పల్నాటి తిరుమలగా పేరుగాంచి కోరిన కోర్కెలు తీర్చే శ్రీ నేతి వెంకన్న స్వామి తిరునాళ్ల కావటంతో పల్నాటి ప్రాంతాలలోని పలు గ్రామాల నుంచి భక్తులు ఎక్కువ సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. మంత్రి అంబటి రాంబాబు దంపతులతో వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. మొదటి శనివారం తిరునాళ్లను పురస్కరించుకొని రూ.4,67,941 ఆదాయం వచ్చినట్లు ఈవో శ్రీనివాసరెడ్డి తెలిపారు.

పెదకూరపాడుని చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలి : వెన్నా

బెల్లంకొండ, మార్చి 16 : పెదకూరపాడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బాష్యం ప్రవీణ్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు కానుకగా ఇవ్వాలని బెల్లకొండ మండల కోర్ కమిటీ సభ్యులు వెన్నా సీతారామిరెడ్డి అన్నారు. బెల్లంకొండ మండలంలోని నాగిరెడ్డిపా లెం గ్రామంలో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. ముందుగా భాష్యం ప్రవీణ్ స్టిక్కరింగ్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీటీసీ తిప్పిరెడ్డి కిచ్చారెడ్డి, సుబ్బారెడ్డి, శ్రీనివాసరెడ్డి, ఎరుకలయ్య, డొడ్డలి, బీసీ సంఘం అధ్యక్షుడు గుంజా గంగారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్సు చోరీ చేసిన యువతి

సత్తెనపల్లి, మార్చి 16 : మండలంలోని కంకణాలపల్లికి చెందిన ఇద్దరు మహిళలు వైద్య పరీక్షల నిమిత్తం గుంటూరు వెళ్ళేందుకు తాలూకా సెంటర్‌కు వచ్చి బస్సు ఎక్కారు. అక్కడ అదే సమయంలో ఒక యువతి ప్రయాణికురాలి లాగా బస్సు ఎక్కి వారి సంచిలో ఉన్న పర్సును దొంగిలించి పారిపోయింది. బాధిత మహిళలు పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీసీ కెమేరాల ద్వారా దొంగతనానికి పాల్పడిన యువతిని పోలీసులు గుర్తించారు. రూ.20 వేలు వరకు నగదు అపహరణకు గురైనట్లు బాధితులు పోలీసులకు తెలిపారు.

ఆక్రమణ అడ్డుకున్నందుకు దాడి

● గాయపడిన టీడీపీ నేత

గురజాలటౌన్, మార్చి 16: ఆక్రమణకు అడ్డుకునేందుకు వెళ్లిన టీడీపీ నేతపై దాడికి తెగబడిన ఘటన మండలంలోని పులిపాడులో జరిగింది. గ్రామానికి చెందిన చిన్నం శివరామయ్యకు గ్రామ శివారులో తన పూర్వీకుల ద్వారా సంక్రమించిన 20 సెంట్లు భూమి ఉంది. దీనిపై అధికార పార్టీ నేతల కన్ను పడింది. దీన్ని ఆక్రమించుకునేందుకు శనివారం ట్రాక్టర్లతో మట్టి తోలారు. విషయం తెలుసుకున్న శివరామయ్య, తన తమ్ముడు శ్రీనుతో కలిసి అక్కడకు చేరుకొని ఆక్రమణను అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఒక్కసారిగా వైసీపీ నేతలు మూకుమ్మడికిగా కర్రలు, రాళ్లతో దాడికి దిగారు. ఈ దాడిలో శివరామయ్యకు తలకు తీవ్ర గాయం కాగా, అతని తమ్ముడికి స్వల్ప గాయాల్యాయి. వీరు గాయాలతోనే గురజాల పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేశారు. తాను, తన తమ్ముడిపై వైసీపీ నేతలు ఎం.శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, సతీష్‌లు దాడి చేశారని చెప్పారు. తమకు రక్షణ కల్పించాలని కోరారు. పోలీసులు వారివురిని వైద్యచికిత్స నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు పంపారు. కాగా వైసీపీ నేతలు కూడా స్టేషన్‌కు చేరుకొని వారు కూడా ఫిర్యాదు చేశారు.

అరాచక పాలన అంతానికి నాంది

పెదకూరపాడు, మార్చి 16 : జగన్ అరాచక పాలనకు అంతిమ గడియలు దగ్గరపడ్డాయని టీడీపీ మండల అధ్యక్షుడు అర్తి మళ్ళ రమేష్ అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌ను ఈసీ ప్రకటించటంతో పెదకూరపాడులో శనివారం బాణా సంచా కాల్చి ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు భాష్యం ఆంజనేయులు, గల్లా బాబూరావు, తెలుగు యువత మండల నాయకులు మక్కెన సాగర్, గల్లా శివ, టీడీపీ మండల నాయకులు మద్దినేని కోటేశ్వరరావు, వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు.

● అచ్చంపేట, మార్చి 16 : ఎన్నికల కోడ్ వచ్చిన వెంటనే అచ్చంపేట మండలంలో టపాసులు కాల్చి హర్షం వ్యక్తం చేసినట్టు టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం తెలిపారు.

మాజీ ఎంపీటీసీ పుల్లయ్య మృతి

పెదకూరపాడు, మార్చి 16 : మండల టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీటీసీ చెరుకూరి పుల్లయ్య(77) శనివారం మృతి చెందారు. ఆయన మృతదేహానికి టీడీపీ మండల అధ్యక్షుడు అర్తి మళ్ళ రమేష్, మాజీ ఎంపీపీలు రామగోపాలరావు, గల్లా బాబూరావు, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి భాష్యం ఆంజనేయులు, మద్దినేని వెంకట సత్యనారాయణ నివాళులర్పించారు. ఎమ్మెల్యే శంకరరావు కూడా పుల్లయ్య మృతదేహానికి నివాళులర్పించారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్

బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతే టీడీపీ లక్ష్యం

● పెదకూరపాడు అభ్యర్థి భాష్యం ప్రవీణ్

అచ్చంపేట, మార్చి 16 : తెలుగుదేశం పార్టీ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తుందని నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ అన్నారు. అచ్చంపేటలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. నియోజకవర్గంలో ఇసుక, మద్యం మాఫియా పెట్రేగిపోతుందని, కారకులైన వైసీపీ ఎమ్మెల్యేని ఓడిద్దామన్నారు. రోడ్లు అధ్వానంగా ఉన్నాయని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఒక్క సంతకంతో సమస్యలు పరిష్కరిస్తానన్నారు. వందలాది మంది నాయకులు ప్రవీణ్‌ను శాలువాలతో ఘనంగా సత్కరించారు. సమావేశంలో టీడీపీ మండల అధ్యక్షుడు నందిగం ఆశీర్వాదం, నల్లమేకల వెంకటేశ్వర్లు, బద్దుల శ్రీనివాసరావు, చల్లా అనూపకళ, పసుపులేటి పాపిరెడ్డి, గంధం కోటేశ్వరరావు, పొన్నెకంటి శ్రీనివాసరావు, ఎస్కే కాసుల, సందెపోగు సామేలు, మొక్కపాటి గిరిబాబు, పాటిబండ్ల బాపిరాజు, వినిగండ్ల కోటయ్య తదితర నాయకులు పాల్గొన్నారు. బొప్పూడిలో జరిగే ప్రజాగళం బహిరంగ సభను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

వైసీపీ కార్యాలయం దగ్ధం చేసిన కేసులో ఇద్దరు అరెస్టు

అమరావతి, మార్చి 16 : మండల పరిధిలోని ధరణికోట గ్రామంలో శుక్రవారం ఉదయం వైసీపీ ఏర్పాటు చేసిన తాత్కాలిక పార్టీ కార్యాలయాన్ని గ్రామానికి చెందిన వి.రమణయ్య, పి.పూర్ణచంద్రరావు మద్యం మత్తులో తగులబెట్టారు. దీనికి సంబంధించి ఇరువురుపై పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అయితే పోలీసులు టీడీపీ నాయకులు దండా నాగేంద్ర, కంచేటి సాయిబాబు, షేక్ జానీ ఆదేశాలతోనే తగులబెట్టామని వారు ఒప్పుకున్నట్లు రిపోర్టులో పేర్కొని వారిపై నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేశారు. కాగా మద్యం మత్తులో ఇద్దరు ఆకతాయిలు చేసిన పనికి టీడీపీ నాయకులు నాగేంద్ర, కంచేటి సాయి, జానీపై అక్రమ కేసు బనాయించారని దానిని తీవ్రంగా ఖండిస్తున్నానని పెదకూరపాడు టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్ తెలిపారు. రానున్న ఎన్నికలలో టీడీపీ కూటమి అధికారంలోకి రావడం ఖాయమని, నాయకులు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టినవారు ఎవరైనా వదిలిపెట్టేది లేదని హెచ్చరించారు. అక్రమ కేసులను కోర్టులలో తేల్చుకుంటామని, ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

విజయవాడ తరలివెళ్ళిన టీడీపీ న్యాయవాదులు

సత్తెనపల్లి, మార్చి 16 : రాష్ట్ర టీడీపీ లీగల్ సెల్ ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి సత్తెనపల్లి టీడీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మద్దినేని వెంకట చలపతిరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు వాహనాల్లో విజయవాడ తరలివెళ్ళారు. ఎన్‌టీఆర్ భవన్ వద్ద వాహనాల ర్యాలీకి చలపతిరావు పార్టీ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో డీ.బాపయ్య చౌదరి, జానీ ఖాజావలి, దివ్వెల శ్రీనివాసరావు, అనుమోలు జయరామ్, పూదోట రాజు, ఉల్లం శేషగిరిరావు, అజయ్ ఉన్నారు.





పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రరెడ్డి

నియమావళిపై సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

● మున్సిపల్ కమిషనర్ రవిచంద్రరెడ్డి

నరసరావుపేట రూరల్, మార్చి 16: రాష్ట్రంలో ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున మునిసిపల్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రరెడ్డి తెలిపారు. నరసరావుపేట పురపాలక సంఘం పరిధిలో మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్ర రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ ట్రావెలర్ బంగ్లాలో పురపాలక సంఘంలో ఉన్న అన్ని డిపార్టుమెంట్ సెక్షన్ హెడ్లకు, సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ సి.రవిచంద్రరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున పురపాలక సంఘం తరపున తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాధ్యతలు, పురపాలక సంఘం వారు చేయవలసిన పనులను గురించి అందరికీ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ కనకారావు, మున్సిపల్ డిప్యూటీ ఇంజనీర్ వాలేటి శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ నరసింహారావు, మున్సిపల్ మేనేజర్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ రామకోటయ్య తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ చదలవాడ అరవిందబాబు సమక్షంలో టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు తదితరులు

టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్తలు

నరసరావుపేట టౌన్, మార్చి 16: నరసరావుపేట పట్టణంలోని 31వ వార్డుకు చెందిన వైసీపీ కార్యకర్తలు 30 కుటుంబాలు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు సమక్షంలో శనివారం తెలుగుదేశం కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీలో చేరిన కార్యకర్తలు మాట్లాడుతూ ఆర్థిక దోపిడి చేయడంలో జగన్‌మోహన్‌రెడ్డి పీహెచ్‌డీ చేశారన్నారు. పేదవాడికి సాయంచేసే గొప్ప మనసున్న నాయకుడు డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి ఎందరికో ప్రాణదానం చేశారన్నారు. అందుకే తెలుగుదేశంలో చేరి అరవిందబాబు గెలుపుకోసం సర్వసం ఒడ్డుతామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు మడకా శివప్రసాద్, చింక రవికుమార్, పూజల చౌడయ్య, కళ్యాణం రాంబాబు, షేక్ బాజీ, అబ్దుల్ గఫార్, కొల్లిపాక చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో 156 కేసుల పరిష్కారం

నరసరావుపేట లీగల్, మార్చి 16: స్థానిక న్యాయస్థాన భవనాల ఆవరణలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్‌అదాలత్‌లో 156 కేసులను పరిష్కరించినట్లు 13వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు ఇన్‌చార్జ్ న్యాయమూర్తి, జిల్లా ప్రధాన న్యాయాధికారి వైవీఎస్‌బీజీ పార్థసారథి తెలిపారు. సివిల్, క్రిమినల్, ముందస్తు వ్యాజ్యాలు తదితర అన్నిరకాల కేసులను పరిష్కరించినట్లు ఆయన తెలిపారు. న్యాయాధికారులు పార్థసారథి, మధుస్వామి, ప్రవలికలు మూడు బెంచ్‌లుగా ఏర్పడి కేసులను పరిష్కరించారు. పరిష్కారమైన కేసుల్లో రూ.1,60,76,685 కక్షిదారులకు లబ్ధిచేకూరినట్లు తెలిపారు. అదాలత్‌లో న్యాయవాదులు ఎం.చంద్రశేఖర్, కే ఆనంద్‌కుమార్, జీ రాజేష్ కుమార్, జీవీఎస్ ప్రసాదు, ఎం నాగరాజు, హరీష్ కుమార్, పోలీసులు, కక్షిదారులు పాల్గొన్నారు.

వృద్ధులకు వైద్య పరీక్షలు

నరసరావుపేట లీగల్, మార్చి 16: పట్టణంలోని 5వ వార్డు సచివాలయం వద్ద హ్యాండ్స్ ఆఫ్ కంఫాషన్ సేవా సంస్థ నడుపుతున్న నిరాశ్రయుల వసతి గృహంలో శనివారం మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ సిబ్బంది నిరాశ్రయులకు వివిధరకాల పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు.

26 నుంచి మహంకాళి ఆలయ తిరునాళ్ల

నరసరావుపేట రూరల్, మార్చి 16: మండలంలోని ఇస్సప్పాలెంలోని మహంకాళి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారి 49వ వార్షిక తిరునాళ్ళ మార్చి 26వ తేదీ నుంచి మార్చి 28వ తేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి టి.సుధాకరరెడ్డి తెలిపారు. శనివారం ఉదయం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి చేతులమీదుగా తిరునాళ్ళ ఆహ్వాన పత్రిక ఆవిష్కరించారు. కార్యక్రమములో ధర్మకర్త మండలి చైర్మన్ కొత్త సాంబశివరావు సభ్యులు కాకుమాను వెంకట బదరీనారాయణ, బూసా సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఆలపాటి ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో రక్తదానం

నరసరావుపేట టౌన్, మార్చి 16: స్థానిక కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో నరసరావుపేట రోటరీ క్లబ్, నేషనల్ సర్వీస్ స్కీమ్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు, కళాశాల డైరెక్టర్ డి.శ్రావ్య, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.రామారావు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు. 25యూనిట్ల రక్తదానం జరిగింది.

రూ.12 లక్షలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

చిలకలూరిపేట, మార్చి 16: చిలకలూరిపేట నియోజకవర్గంలో వివిధ ప్రాంతాలకు చెందిన పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులకు శనివారం రూ.12లక్షల సాయం శాసనమండలి సభ్యుడు మర్రి రాజశేఖర్ అందజేశారు. యడ్లపాడు మండలంలోని సొలస గ్రామానికి చెందిన బాపతు సామ్రాజ్యం కుటుంబానికి రూ.2.30 లక్షలు, చిలకలూరిపేట మండలం లింగంగుంట్ల గ్రామానికి చెందిన ఎల్.కుందనకు రూ.2.20లక్షలు, పట్టణంలోని గుర్రాల చావిడికి చెందిన షేక్ బైరున్నీసాకు రూ.2.25లక్షలు, పండరీపురంనకు చెందిన కే సునీలకు 1.30 లక్షలు, వీరితో పాటు మరి కొందరికి చెక్కులను ఆయన అందజేశారు.

హడావుడిగా సచివాలయం ప్రారంభం

యడ్లపాడు, మార్చి 16: ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి వస్తే ప్రారంభానికి ఆటంకాలు ఏర్పడతాయని భావించిన వైసీపీ నాయకులు హడావుడిగా శుక్రవారం గ్రామ సచివాలయం ప్రారంభించారు. నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేయటంలో జాప్యం చేయటంతో మండలంలోని జాలాది గ్రామ సచివాలయ నిర్మాణం నాలుగు సంవత్సరాలుగా కొనసాగుతూనే ఉంది.

అనాథ వృద్ధుడికి శ్రీకరుణ వృద్ధాశ్రమంలో ఆశ్రయం

నరసరావుపేట టౌన్, మార్చి 16: కేరళకు చెందిన వ్యక్తి కుమార్ భార్య, పిల్లలను కోల్పోయి బతుకుతెరువుకోసం నరసరావుపేటకు వచ్చి హోటల్‌లో పని చేసేవాడు. వృద్ధాప్యంతో ఏ పని చేసుకోలేని స్థితిలో రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్నాడు. దీంతో అక్కడ ఉండే కొందరు ప్రకాశం జిల్లా పడమర వీరాయపాలెంలో ఉండే కరుణ వృద్ధాశ్రమ నిర్వాహకుడు కాశయ్యకు సమాచారం అందజేశారు. శనివారం కాశయ్య వచ్చి స్థానికుల సహకారంతో వృద్ధుడు కుమార్‌ను ఆశ్రమానికి తరలించారు. ఇందుకు గుంటూరుకు చెందిన విశ్రాంత ఎంఈవో కమాలకర్, నరసరావుపేట బంగారం దుకాణదారుడు రమేష్‌రెడ్డి సహకారం అందించారు.

అహంకారులకు గుణపాఠంచెప్పాలి

● పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ

వినుకొండ, మార్చి 16: రాష్ట్రంలో అరాచక ప్రజావ్యతిరేక వైసీపీ పాలనను తరిమికొట్టి అహంకారులకు తగిన గుణపాఠం చెప్పాలని పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. పట్టణంలోని శ్రీనివాసనగర్, ఇందిరానగర్‌లో శనివారం ఇంటింటికి తెలుగుదేశం ప్రచార కార్యక్రమాన్ని శనివారం మాజీ ఎమ్మెల్యే మక్కెనతోపాటు జనసేన పార్టీ నాయకులు నాగశ్రీను, నిశంకర శ్రీనివాసరావులతోపాటు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ చైర్మన్ లీలావతితో కలిసి పార్టీ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా పట్టణంలోని శ్రీనివాసనగర్‌లోని అలివేలి మంగ సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పార్టీ ప్రచార కార్యక్రమానికి పట్టణంలోని వివిధ వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ఉత్సాహంతో ఇంటింటి తిరిగి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన మ్యానిఫేస్టో కరపత్రాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బొల్లా బ్రహ్మనాయుడు అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టి జైలుకు పంపడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ అయూబ్‌ఖాన్, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి షమీమ్ ఖాన్, టీడీపీ నాయకులు పీవీ సురేష్, తదితరులు పాల్గొన్నారు.

పార్టీలో చేరికలు...

మండలంలోని తిమ్మాయపాలెంలో వైసీపీ నుంచి 40 కుటుంబాలు టీడీపీలో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాదినేని ఆంజనేయులు, మక్కెన కొండలు, కె.వెంకటరెడ్డి, ఎం.ఏడుకొండలు, ఎం.రామబ్రహ్మం, ఏకాంబరం, బండారు శివయ్య, మాదాల కృష్ణ, చల్లా ప్రసాద్, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ఇందిరానగర్‌లో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు జీవీ, మక్కెన తదితరులు

పొట్టి శ్రీరాములు పోరాటం చిరస్మరణీయం

మాజీ మంత్రి ప్రత్తిపాటి



పొట్టి శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, టీడీపీ నేతలు

చిలకలూరిపేట అర్బన్, మార్చి 16: రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ఆలోచించిన విధానం, ఆయన చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయాయని మాజీ మంత్రి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. ఇప్పుడు రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో ప్రతి ఒక్కరు మళ్ళీ అదే స్ఫూర్తితో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. నవ్యాంధ్ర బాగు కోసం జరుగుతున్న పోరాటంలో అందరూ కలసి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా శనివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ప్రత్తిపాటి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

● నరసరావుపేట లీగల్: ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి ఆత్మార్పణ చేసిన పొట్టి శ్రీరాములు జయంతిని పల్నాడు జిల్లా పోలీసులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్పీతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

● రొంపిచర్ల: మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పడాల చక్రారెడ్డి, పసుమర్తి ఆదినారాయణ, కొప్పు కోటయ్య, గొడవర్తి శ్రీనివాసరావు, సరికొండ తిమ్మరాజు, కల్లి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. చాక్లెట్‌లు, బిస్కెట్లను పంపిణీ చేశారు.

● శావల్యాపురం: తహసీల్దార్ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి రెవెన్యూ అధికారులు నివాళులర్పించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాసరయ్య, ఏఎస్‌వో చెన్నయ్య, సర్వేయర్ నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి చింతా శ్రీనివాసరావు, వీఆర్వో అక్కయ్య, సర్వేయర్ కిరణ్, కంప్యూటర్ ఆపరేటర్ బ్రహ్మం పాల్గొన్నారు.

● వినుకొండ: పొట్టి శ్రీరాములు 123వ జయంతి కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, జనసేన పార్టీ నాయకులు నిశంకరరావు శ్రీనివాసరావు, నాగశ్రీనులతో పాటు బీజేపీ నాయకులు మేడం రమేష్, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

● చిలకలూరిపేట: పొట్టి శ్రీరాములుకు 124 జయంతి సందర్భంగా శనివారం మిత్ర సర్వీస్ సొసైటీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఆర్యవైశ్య సంఘాల నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కే నాగేశ్వరరావు, గిరిజన సంఘాల నాయకుడు శ్రీను నాయక్, విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు తుర్లపాటి వెంకట నగేష్; ఆర్ వెంకట్, కే శ్రీనివాస గౌడ్, ఎస్ నాగరాజు, కొప్పురావూరి నాగేశ్వరరావు, మురికిపూడి ప్రసాదు, చిన్నానాయక్ తదితరులు పాల్గొన్నారు.

● వినుకొండ: పొట్టి శ్రీరాములు 123వ జయంతిని ఆర్యవైశ్య సంఘం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని నర్సరావుపేట రోడ్డులోని పొట్టి శ్రీరాముల విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు గుడిపాటి గుర్నాథం, ఆర్యవైశ్య సంఘం నాయకులు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పెంద్యాల శ్రీనివాసరావు, బెల్లంకొండ వెంకటలక్ష్మి ప్రసాద్, పొత్తూరి రాము, పెనుగొండ శ్రీనివాసరావు, గాంధీ, మోటమర్రి నరసింహరావు, చిలంకూరి కోటేశ్వరరావు, టి.శ్రీనివాసరావు, అన్నా సుబ్బారావు, మేడం సుదాకర్, యర్రం రాము, పెంద్యాల సురేష్, గజవల్లి పవన్, కనుమలచెరువు కోటి తదితరులు పాల్గొన్నారు.

● బొల్లాపల్లి: మండలంలోని వెల్లటూరులో వెల్లటూరు వాసవి క్లబ్ వైభవ్, ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పేరం వేణు, కే లక్ష్మీనారాయణ, మండవ సత్యనారాయణ, గజ్వేలు సుబ్బయ్య, గురివిశెట్టి, కజ్జాయం రామారావు, అర్వపల్లి సుబ్రహ్మణ్యం, కోట శ్రీనివాసరావు, అడకా లింగరాజు, దేసు కోటేశ్వరరావు, పేరం సోమశేఖరం, కాకుమాను ప్రసాదు, గజ్వేలు శ్రీను, మేడం గుప్తా, శిఖాకొల్లి కిషోర్, పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు ఉన్నారు.

బాలుడు మింగిన పెన్సిల్‌బ్యాటరీ వెలికితీత



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ ఐల శ్రీనివాస్

నరసరావుపేట రూరల్, మార్చి 16: పట్టణంలోని శకుంతల జనరల్, గ్యాస్ట్రో లివర్ కేర్ హాస్పిటల్‌లో బాలుడు మింగిన పెన్సిల్ బ్యాటరీని విజయవంతంగా బయటకు తీసినట్లు డాక్టర్ ఐల శ్రీనివాస్ తెలిపారు. నరసరావుపేట మండలం దొండపాడులోని బండారు డేవిడ్ రాజ్, ధనలక్ష్మి దంపతుల కుమారుడైన కౌశిక్ అనే నాలుగు సంవత్సరాల బాలుడు పొరపాటున బ్యాటరీని మింగాడు. డాక్టర్ ఐల శ్రీనివాస్ కొలనోస్కోపీ ద్వారా విజయవంతంగా బ్యారటరీని బయటకు తీశారు. గతంలో కూడా చిన్న పిల్లలు మింగిన పెన్సిల్‌బ్యాటరీలు, నాణేలు, పిన్నీసులు, గొంతులో గుచ్చుకున్న చేపముల్లు, ఎముకలు మొదలగు వాటిని ఎండోస్కోపిక్ పద్ధతి ద్వారా అత్యాధునిక పరికరాలను ఉపయోగించి విజయవంతంగా తీయ డం జరిగిందని డాక్టర్ శ్రీనివాస్ తెలియజేశారు.

విప్పర్ల వద్ద రోడ్డు ప్రమాదం... పాస్టర్ మృతి

రొంపిచర్ల, మార్చి 16: మండలంలోని విప్పర్ల వద్ద రోడ్డు ప్రమాదం జరిగి ఒకరు మృతిచెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గోగులపాడు గ్రామానికి చెందిన ఉయ్యాల అద్దెయ్య (ఆమోసు) (41) విప్పర్లలో పాస్టర్‌గా పని చేస్తున్నారు. గ్రామంలో రహదారి వెంట నడుచుకుంటూ వెళ్తుండగా ద్విచక్ర వాహనం ఒకటి అతన్ని ఢీకొట్టింది. దీంతో వాహనం పైన ఉన్న వారు అద్దెయ్య రహదారిపై పడ్డారు. వెనుక వైపు నుంచి వస్తున్న ట్యాంకర్ రహదారి పై ఉన్న వారిని తప్పించబోయి డివైడర్‌ను ఢీకొట్టింది. ట్యాంకర్ పల్టీలుకొట్టి పాస్టర్‌పై పడటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. రొంపిచర్ల పోలీసులు బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతుని భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోస్టుమార్టం నిమిత్తం నరసరావుపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

మృతుని బంధువులు రాస్తారోకో

మండలంలో విప్పర్ల వద్ద ట్యాంకర్ ఢీకొని ఫాస్టర్ ఉయ్యాల అద్దెయ్య మృతి చెందాడు. కాగా మృతుని బంధువులు అతని కుటుంబానికి న్యాయం చేయాలని శనివారం మధ్యాహ్నం నుంచి హైవేపై రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు ఆరు గంటల పాటు రాస్తారోకో చేపట్టారు. ఎస్ఐ పాల్‌రాజ్ రవీంద్ర సంఘటనా స్థలానికి చేరుకొని మృతుని బంధువులు, లారీ నిర్వాహకులతో మాట్లాడారు. అనంతరం రాస్తారోకో విరమింపచేశారు. రహదారికి ఇరువైపులా భారీ సంఖ్యలో వాహనాలు నిలిచి పోయాయి.

చిలకలూరిపేట వైసీపీలో గంగరగోళం

చిలకలూరిపేట, మార్చి 16: ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన వేళ చిలకలూరిపేట వైసీపీలో గందరగోళం నెలకొని ఉంది. మునిసిపల్ కౌన్సిలర్లు రెండు గ్రూపులుగా విడిపోయారు. ఒకగ్రూపు కొత్తగా చిలకలూరిపేట వైసీపీ అభ్యర్థి నియమితులైన కావటి మనోహర నాయుడును, మరొక గ్రూపు మల్లెల రాజేష్ నాయుడు సమర్థిస్తున్నారు. రాజేష్ నాయుడు శనివారం తన కార్యాలయంలో ఒక సమావేశం ఏర్పాటుచేసి తాను ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. మంత్రి విడదల రజిని తనకు వెన్నుపోటు పొడిచిందని ఆరోపించారు. కొత్తగా మార్కెట్ యార్డు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన గొంటు శ్రీనివాసరెడ్డి, కొందరు మునిసిపల్ కౌన్సిలర్లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేష్ నాయుడు ఎన్నికల్లో తన పోటీ గురించి ప్రకటించారు. ఇదిలా ఉండగా కొత్తగా చిలకలూరిపేట వైసీపీ అభ్యర్థిగా నియమితులైన కావటి మనోహర్ నాయుడు, మంత్రి విడదల రజినీతో కలసి బోయపాలెం వద్ద పార్వతిదేవి అమ్మవారి ఆలయం వద్ద పూజలు చిలకలూరిపేటకు వచ్చారు. భాస్కర్ థియేటర్ సెంటర్‌లో కార్యాలయాన్ని ప్రారంభించారు.